

# నవభూమి

## తెలంగాణ

### అనుబంధం

21 మార్చి ,2025 శుక్రవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## కాంగ్రెస్ ప్రభుత్వం 15 నెలల్లో

# చేసిందేమీ లేదు

- బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్
- బడ్జెట్‌లో హైదరాబాద్‌ను విస్మరించడం శోచనీయం



**హైదరాబాద్ - మార్చి 20:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా బడ్జెట్ కేటాయింపులలో ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని విస్మరించిన తీరుపై నగరంలోని తెలంగాణ భవన్ నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదు... చేసేది ఏమీ లేదు, కనీసం చేసేదానిపై స్పష్టత కూడా లేదు. తెలంగాణ బడ్జెట్ 2025 లో ఉపముఖ్యమంత్రి భట్టి గారి ప్రసంగం పూర్తిగా అవాస్తవాలతో కూడింది. 150 పేరాగ్రాఫ్లతో 72 పేజీలతో బడ్జెట్ ను మొక్కుబడిగా గత సంవత్సరం బడ్జెట్ ను మక్కీకి మక్కి దించుతూ బడ్జెట్ ప్రవేశపెట్టడం తప్పదు అనే రీతిలో బడ్జెట్ను ప్రవేశపెట్టారు గాని ప్రజా సంక్షమం, రాష్ట్ర అభివృద్ధిలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్టు కనబడడం లేదు. ప్రభుత్వము ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా పాలనపై ఇంకా పట్టులేదు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అమలులో, అభివృద్ధి ఫలాలు అందజేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి సుమారు 11 బడ్జెట్లు ప్రవేశపెట్టిన పూర్తిగా అవాస్తవంగా ఇంత ఘోరమైన బడ్జెట్ ఏ బడ్జెట్ లేదు. గత బడ్జెట్ లో కేటాయించిన నిధులను ఖర్చు చేయకుండా మళ్లీ ఆ బడ్జెట్ అంకెలనే ప్రవేశపెట్టి అంకెల గారడిలో చిత్తశుద్ధి కనిపించింది కానీ, ప్రజలకు చేయాల్సిన దానిలో ఎటువంటి స్పష్టత లేదు. తెలంగాణ రాష్ట్రానికి ఆదాయ వనరులలో సింహ భాగంగా సుమారు 60 శాతం రాబడి హైదరాబాదు నుంచి వస్తుంది. గత పదేళ్ల టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసి హైదరాబాద్ నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశాము కనుకే దేశంలోనే తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ స్థాయిలో అభివృద్ధి చెందింది. సుమారు అరవై శాతం రాబడి తెచ్చిపెట్టే హైదరాబాదు నగరాన్ని బడ్జెట్లో పూర్తిగా విస్మరించింది ఈ ప్రభుత్వం.

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలో నగరానికి నలువైపులా నాలుగు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ నిర్మాణంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అధినేత, పెద్దలు కేసీఆర్ గారి చేతుల మీదుగా శంకుస్థాపన జరిగిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లను పూర్తి చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఆస్పత్రుల నిర్మాణ పనుల్లో ఎటువంటి పురోగతి లేదు. మెట్రో రైల్ - 2,3 ఫేస్ లో గతంలో కేటాయించిన నిధులనే విడుదల చేయలేదు. దీంతో ఓల్డ్ సిటీ మెట్రో పనులు నత్తనడకన సాగుతున్నాయి. మెట్రో నిర్మాణంలో ప్రభుత్వానికి నిర్దిష్ట కాల పరిమితి లేదు. ప్రజా అవసరాలకు రాయదుర్గం - శంషాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రోను కొనసాగించాలని చెప్పినా, ఆందోళన చేసినా... ఉన్న నగరాన్ని విస్మరించి ఊహలనగర అభివృద్ధిపై రాష్ట్రం నుంచి ఎటువంటి నిధులు కేటాయించకుండా కేవలం కేంద్ర నిధులపై ఆధారపడడం చూస్తుంటే మెట్రో పనులు ఇప్పట్లో పూర్తయ్యే అవకాశాలు కనబడట్లేదు.

నార్త్ హైదరాబాద్ మెట్రో అభివృద్ధి పనుల్లో ఎటువంటి ముందడుగు లేదు. ఫోర్త్ సిటీలో స్పోర్ట్స్ సిటీ, స్కిల్ ఇండియా పేరుతో ప్రభుత్వం చేస్తున్న హైరానాకు గ్రేటర్ హైదరాబాద్ వాసులు గందరగోళానికి గురవుతున్నారు. ఫోర్త్ సిటీ అభివృద్ధి పేరుతో ప్రభుత్వం ఇన్సైడ్ ట్రేడింగ్, భూదందా చేస్తున్నారు. బడ్జెట్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పి కెసిఆర్ ప్రభుత్వం నిరుత్సాహపరిచిందని అవాస్తవాలు చెప్పిన ఉప ముఖ్యమంత్రి బట్టి గారు, కేవలం గ్రేటర్ హైదరాబాద్ లోనే బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్ళను నిర్మించి ఇప్పటికే 70 వేల ఇళ్లను లబ్ధిదారులకు అందించిన విషయం తెలుసుకొని మాట్లాడాలి.

గత బడ్జెట్లో నియోజకవర్గానికి 3000 ఇండ్లు ఇస్తామని చెప్పి 22,500 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా అరచి పెట్టిన దాఖలాలు లేవు.

ఇక గ్రేటర్ హైదరాబాదులో మౌలిక వసతులు, శాంతిభద్రతల నిర్వహణ లో ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనబడుతుంది. గ్రేటర్ హైదరాబాదులో దాదాపు 40 శాతం వీధిలైట్లు వెలగడం లేదు. వీధిలైట్ల నిర్వహణ కూడా ప్రభుత్వానికి చేతనవడంలేదు. మా బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో శాంతి భద్రతలకై నగరంలో 10 లక్షల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ వాటి నిర్వహణ లేక రోజురోజుకు నగరంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి. పోలీస్ శాఖ నుంచి ఎన్ని వినతులు వచ్చినా ప్రభుత్వం పట్టించుకోక సీసీ కెమెరాల నిర్వహణ కూడా లేకుండా పోయింది. తద్వారా నగరంలో రోజురోజుకి క్రైమ్ రేట్ పెరుగుతూ ఉంది. జిహెచ్ఎంసి పరిధిలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క సీటు రాలేదనే కోపంతోనే హైదరాబాద్ ప్రజలపై పగబట్టి తన అక్కసును వెళ్లబుచ్చుతుంది. హైదరాబాద్ నగరంలో 31 ఫ్లైఓవర్ ల పనులు, 17 అండర్ పాస్ ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని ప్రభుత్వం చెప్పుకోవడం సిగ్గుచేటు. కనీసం తట్టెడు మట్టి కూడా తీయలేదు. తెలంగాణకు గుండెకాయ అయినా హైదరాబాద్ నుంచి ఒక్క శాసనసభ్యుడు, ఒక ఎమ్మెల్సీ కూడా మంత్రి పదవికి అర్హుడు కాడా. ఒక్క మంత్రి పదవి ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే హైదరాబాద్ నగరం సేవారంగంలో ఎంతో అభివృద్ధి చెందిందని చెప్పుకోవడం విడ్డూరం. గత మా బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో 2022 - 23 సంవత్సరానికి గాను 2,41,275 కోట్ల ఐటీ ఎగమతలను సాధించిందంటే అది కేవలం బిఆర్ఎస్ ప్రభుత్వ చిత్తశుద్ధి, నాటి మంత్రి కేటీఆర్ ప్రణాళికలతోనే సాధ్యమైంది. బడ్జెట్ ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే పూడికతీత పనులు చేపట్టినట్టు చెప్పిన అబద్ధాలు చూస్తుంటే గత పాలకులు ఏనాడు మౌలిక వసతుల నిర్వహణలో భాగంగా పూడికతీత పనులు చేయలేదా...? చేయకుండానే హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందిందా...?

అబద్దాలను చెప్పుకుంటూ చివరకు మోరీలను కూడా సాఫ్ చేశామని చెప్పుకొనే దిగజారే స్థాయికి కాంగ్రెస్ ప్రభుత్వం చేరుకుంది. వీరి మాటల్లో భావదారిద్రం తప్పా హైదరాబాద్ నగరాభివృద్ధిపై ఇటువంటి ప్రణాళికలు కనిపించడం లేదు.

ప్రభుత్వం చేసింది లేక, చేసేది లేక, చేయబోయే దానిపై స్పష్టత లేదు.

ధనార్జన ధ్యేయంగా కార్యాచరణ కనపడుతుంది తప్పా ప్రజా సంక్షేమం, అభివృద్ధిపై ప్రభుత్వ ఆసక్తి కనబడట్లేదు.

హెచ్ ఆర్ డి సి ఎల్, ఎస్ ఎన్ డి పి, ఎస్ ఆర్ డి పి పనులపై బడ్జెట్లో అసలు దాని ప్రస్తావనే లేదు. పోనీ ప్రభుత్వానికి హెచ్ ఆర్ డి సి ఎల్, ఎస్ ఎన్ డి పి, ఎస్ ఆర్ డి పి పనులపై నగరానికి చెందిన శాసనసభ్యులుగా మేము చెబుదామంటే వినే పరిస్థితిలో లేరు.రెండు మూడు రోజుల్లో జరిగే బడ్జెట్ సమావేశాల్లో హైదరాబాదు నగరంపై ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరిస్తాం, ప్రభుత్వాన్ని నిలదీస్తాం. అప్పటికి ప్రభుత్వం చలించకుంటే ఆందోళన, ధర్నాలు ఉదృతం చేస్తామ్

# బెట్టింగ్ యాప్స్ ప్రమోటర్లకు ఝలక్

- సినీ నటులు, యాంకర్లు, యూట్యూబర్లపై కేసు
- దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మితో సహా 25 మందిపై పోలీసుల కొరడా
- నిషేధిత యాప్స్‌లో నటించిన సెలబ్రిటీలపై ప్రజాగ్రహం



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, మార్చ్ 20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన బెట్టింగ్, యాప్ లను ప్రమోట్ చేసిన సెలబ్రిటీలకు పోలీసులు ఝలక్ ఇచ్చారు. హీరోలు, యాంకర్లు, యూట్యూబర్లతో సహా మొత్తం 25 మందిపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. నిషేధించబడిన బెట్టింగ్ యాప్ ల ప్రమోషన్ కోసం సెలబ్రిటీలు నటించడం వల్ల అని నిజమని నమ్మి వేలాది మంది లక్షలాది రూపాయలు మోసపోయి తమ జీవితాలను నాశనం చేసుకున్నారని మియాపూర్ ప్రాంతానికి చెందిన ప్రమోద్ శర్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మియాపూర్ పోలీసులు నటులు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండ, ప్రకాష్ రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, నిధి అగర్వాల్, యాంకర్లు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు అయిన అనన్య నాగళ్ళ, సిరి హనుమంతు, శ్రీముఖి, వర్షిని సౌందరాజన్, వాసంతి కృష్ణ, శోభ శెట్టి, అమృత చౌదరి, నాయని పావని, నేహా పఠాన్, పండు, పద్మావతి, ఇమ్రాన్ ఖాన్, విష్ణు ప్రియ, హర్ష సాయి, భయ్యా సన్ని యాదవ్, శ్యామల, టేస్టీ తేజ, రీతు చౌదరి, బండారు శేషాయని సుప్రితలపై భారత న్యాయ సంహిత చట్టం (బిఎన్ఎస్) సెక్షన్లు 318(4) 112 రెడ్ విత్ 49, టీఎస్జీఏ 3, 3(ఎ),4, ఐటిఎ 66-డి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. మియాపూర్ ఇన్స్పెక్టర్ కె.క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సెలబ్రిటీలు తమ బాధ్యతను మరిచి డబ్బు కోసం నిషేధిత బెట్టింగ్, గేమింగ్, లోన్ యాప్స్ లలో నటించి సమాజాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో ఘోర రోడ్డుప్రమాదాలు

**హైదరాబాద్ -నవభూమి ప్రతినిధి, మార్చి 20:** తెలంగాణ వ్యాప్తంగా ఇవాళ (గురువారం) రోడ్డు ప్రమాదాలు పలువురి కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. వివిధ జిల్లాల్లో జరిగిన వాహన ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందగా.. పలువురికి తీవ్రగాయాలు అయ్యాయి. మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం కొలపల్లి గ్రామం వద్ద ఆగి ఉన్న ట్రావెల్స్ బస్సును డీసీఎం వాహనం వెనక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. 11 మందికి తీవ్రగాయాలు అయ్యాయి. ప్రమాదాన్ని గుర్తించిన స్థానికులు బాధితులను హుటాహుటిన జోగిపేట్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. బాధితుల్లో నలుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కాగా, క్షతగాత్రులంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయనగరం జిల్లాకు చెందిన వారిగా తెలుస్తోంది. వీరంతా మహారాష్ట్రలోని పండరిపూర్, తుల్జాపూర్ ఆలయాలను దర్శంచుకుని బస్సులో తిరిగి వస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. మరోవైపు కామారెడ్డి జిల్లాలోనూ ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. గాంధారిలో అర్ధరాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులపైకి కారు దూసుకెళ్లింది. పోలీసులు రోడ్డుపక్కన నిలబడి ఉండగా.. వేగంగా దూసుకొచ్చిన కారు ఇద్దరు కానిస్టేబుళ్లను ఢీకొట్టింది. ఈ ఘటనలో కానిస్టేబుల్ రవి కుమార్(40) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. సుభాశ్ అనే మరో కానిస్టేబుల్‌కి తీవ్రగాయాలు అయ్యాయి. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోనూ తీవ్ర విషాదం నెలకొంది. రాజక్కపేట శివారులో ప్రమాదవశాత్తూ ట్రాక్టర్ బోల్తాపడింది.

## చేగుంట తైబజార్ వేలం పాట గెలుచుకున్న ఈసారం వెంకట గౌడ్





**చేగుంట మార్చి 20 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రం గ్రామపంచాయతీ కార్యదర్శి నరేష్, ఎంపీఓ ప్రశాంత్ అధికారుల ఆధ్వర్యంలో తై బజార్ వేలంపాట నిర్వహించారు 2025 26 సంవత్సరం గాను బజార్ వేలంపాటలో ఈసారం వెంకట్ గౌడ్ 19 71 000 పాట కైవాసం చేసుకున్నారు తై బజార్ వేలంపాట కోసం ముగ్గురు పోటీ పడగా ప్రభుత్వం సూచించిన విధంగా ఈసారం వెంకట గౌడ్ గెలుపొందారు గత సంవత్సరం కంటే 2025 26 సంవత్సరంలో ఒక్క లక్ష 40 వేల రూపాయలు ఎక్కువ రావడంతో వారికి తై బజార్ అప్పగించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నరేష్ ఎంపీవో ప్రశాంత్ వేలంపాటదారులు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తలారి లింగం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## స్నేహితుని కుటుంబానికి ఆర్థికసాయం



**రామకృష్ణాపూర్-నవభూమి-** పట్టణంలోని స్థానిక లెనిన్ నగర్ కు చెందిన రెడ్డి రాజుల తిరుపతి ఇటీవల కిడ్నీ వ్యాధితో బాధపడుతూ మృతి చెందారు.తిరుపతి మరణ వార్త తెలుసుకొన్న స్థానిక సివిరామన్ పాఠశాలలో చదువుకున్న 2004-05 పదవ తరగతి బ్యాచ్ తన తోటి స్నేహితులు గురువారం దశ దిన కర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించి,21 వేల రూ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి స్నేహితుల బృందం పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**చేగుంట మార్చ్ 21 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ఇటీవల మరణించిన. ఎర్ర.చంద్రం స్వామి తల్లి గారైన ఎర్ర పోచమ్మ కుటుంబానికి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చౌదరి శ్రీనివాస్ 50 కిలోల బియ్యం అందజేయడం జరిగింది ఇట్టి ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడు బెదరమైన స్వామి దేవరాజ్ కొమ్ము ఎల్లం ఎండి అప్సర్ ఎగ్గడి ఇస్తార్ ఎగ్గడి బాబు మొయ్య బాబు ఎర్ర ముత్తయ్య కొమ్ము నందు ఎగ్గడి భరత్ ఎగ్గడి ఎల్లం మొయ్యలాలు మోడమైన స్వామి భూపాల్ లాలు తదితరులు పాల్గొన్నారు



# గిరిజన హామీలు తుంగలో తొక్కిన బడ్జెట్

■ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు భూక్య సురేందర్ రాథోడ్ నాయక్



**రాయపర్తి మార్చి 19( నవభూమి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో గిరిజనులకు అనేక హామీలు ఇచ్చింది. సమ్మక్క సారక్క పథకం కింద ప్రతి గిరిజన తండా,గూడెం పంచాయితీలకు 25 లక్షలు ఇస్తామన్నారు. అంబేద్కర్ అభహస్తం కింద ప్రతి ఎస్టీ కుటుంబానికి 12 లక్షల ఆర్థిక సాయం అందిస్తామన్నారు. పెండింగ్ లో ఉన్న పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామన్నారు. మైదాన ప్రాంతాల్లో ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ఐదు ఐటిడిఏ లను ఏర్పాటు చేస్తామన్నారు.అధికారంలోకి వచ్చిన మొదటిసారి పూర్తిస్థాయి బడ్జెట్లో గిరిజనులకు ఇచ్చిన హామీల గురించి బడ్జెట్ ప్రసంగంలో కానీ కేటాయింపుల్లో గాని లేకపోవడం గిరిజనులను మోసం చేయడమే. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 26 మొత్తం రాష్ట్ర బడ్జెట్ 3,04,965 లక్షల కోట్లలో రెవెన్యూ బడ్జెట్ 2,26,982 కోట్లలో గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 22,698 కోట్లు న్యాయంగా రావాల్సి ఉండగా కేవలం 17, 169 కోట్లు మాత్రమే కేటాయించి గొప్పగా కేటాయించామని చెప్పడం హాస్యాస్పదం.ఈ నిధుల్లో కూడా గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఖర్చు అయ్యే నిధులు కావు. ఇందులో గిరిజన సంక్షేమశాఖ కింద కేటాయించిన 6860 కోట్లు మాత్రమే గిరిజనుల అభివృద్ధికి ఖర్చు అవుతాయి. మిగిలిన 10 వేల కోట్లకు పైగా 32 శాఖల కింద చూపిన లెక్కలు అంకెలు సంకేలే తప్ప గిరిజనుల అభివృద్ధికి ఏమాత్రం ఖర్చు కావు. గతేడాది బడ్జెట్లో 17, 065 కోట్లు కేటాయించగా ఈ ఏడాది కేవలం 104 కోట్లు మాత్రమే పెంచడం హాస్యాస్పదం. ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రసంగంలో గిరి వికాసం కింద 2.1 మంది పోడు భూముల రైతులకు నాలుగేళ్లలో 12,600 కోట్లతో సౌర పంపు సెట్ల ద్వారా సాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. కానీ పోడు భూముల్లో రైతులకు గిట్టుబాటు అయ్యే పంటలకు ప్రోత్సహకాలు ఇస్తామని చెప్పకుండా అటవీ ఉత్పత్తుల తోటల పెంపకానికి ప్రోత్సహిస్తామని చెప్పడంలో ఆంతర్యం ఏమిటో స్పష్టత ఇవ్వాలి. పోడు భూముల్లో అటవీ శాఖ జోక్యాన్ని పెంచి క్రమంగా పోడు భూములను లాక్కునే ప్రయత్నంమా అనే అనుమానాలు కలుగుతున్నాయి. గ తేడా అది ట్రైకా రుణాలకు 360 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లో 300 కోట్లకు తగ్గించింది. ఇవి పాత బకాయిలు చెల్లించడానికి కూడా సరిపోవు. ఇప్పటికే 30 వేల మంది గిరిజన లబ్ధిదారులకు 219 కోట్లు చెక్కుల రూపంలో చెల్లించాల్సినవి చెల్లించకుండానే హడావిడిగా ట్రై కార్ సంస్థ రుణాలను రాజీవ్ యువ వికాసం పథకంలో విలీనం చేస్తూ 1360 కోట్లు కేటాయించడం పాత లబ్ధిదారుల్లో ఆందోళన కలిగించే అంశం. గిరిజన సంక్షేమ శాఖకు కేటాయించిన నిధుల్లో సైతం 50 శాతం నిధులు మౌలిక సదుపాయాలు, భవనాల నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల జోబులు నింపేందుకు కేటాయించారు. గిరిజన ప్రాంతాల్లో తండాలు, గూడాలకు కరెంటు, రోడ్లు, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలకు అధికంగా నిధులు కేటాయించాల్సిన ప్రభుత్వం గిరిజన ఆవాసాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి కేవలం 400 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుంది. అంతరిస్తున్న ఫీవీటీజీ గిరిజన తెగల నివాసం ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి కేవలం 50 కోట్లు మాత్రమే కేటాయించడం అన్యాయం. షెడ్యూల్ ప్రాంతంలో గత అనేక సంవత్సరాలుగా నిధుల లేమితో సతమతమవుతున్న ఐటీడీఏల భివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం 75 కోట్లు కేటాయించడం గిరిజనుల పట్ల చిత్తశుద్ధిని తెలియజేస్తున్నది. అని తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షుడు భూక్య సురేందర్ రాథోడ్ తెలియజేశారు

# మండల కేంద్రంలో బీసీ కాలనీ సమస్యలను పరిష్కరించండి

■ పంచాయతీ కార్యదర్శి వినతిపత్రం అందజేసిన రామాంజనేయ యూత్ నాయకులు





**వీపనగండ్ల మార్చి 21 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలోని, బీసీ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని శ్రీరామాంజనే యూత్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. బీసీ కాలనీ శ్రీరామాంజనేయ యూత్ సభ్యులు మాట్లాడుతూ,,, మండల కేంద్రంలో బీసీ కాలనీ పేరుకుపోయినటువంటి, డ్రైనేజీ సమస్య వల్ల దోమలకి, పందులకి మా కాలనీ వాసన గా మారి ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని అన్నారు. అలాగే కాలనీ ప్రజల ఆరోగ్యాని దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యను త్వరగా పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి కోరారు.లేని పక్షంలో కాలనీ ప్రజలతో కలిసి ఆందోళన చెయ్యడానికి సిద్దపడుతామని శ్రీ రామాంజనేయ యూత్ సభ్యులు అన్నారు. ఈ కార్యక్రమంలో ముంత.శేఖర్, బాలకృష్ణ, మండ్ల.బాబు, మంగ దొడ్డి. శేఖర్, నరేష్, శ్రీ రామాంజనేయ యూతు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులు ప్రజా సమస్యలపై పనిచెయ్యండి

■ తీన్మార్ మల్లన్న

■ మీకు అండగా నేనున్నానంటూ భరోసా



**చేవెళ్ల మార్చ్ 20 నవభూమి :** జర్నలిస్టులో ప్రజా సమస్యలపై పనిచేయాలని, మీకు అండగా నేనుంటానని క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ జర్నలిస్టులను ఉద్దేశించి అన్నారు. గురువారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ జర్నలిస్టులతో బోడుప్పల్ క్యూన్యూస్ కార్యాలయంలో జరిగిన క్యూ న్యూస్, శనార్తి తెలంగాణ జర్నలిస్టుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ... జర్నలిజం ప్రజల సమస్యలను ప్రతి దృష్టి తీసుకెల్లి ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతూ, ప్రభుత్వ విధివిధానాలు ప్రజలకు సంపూర్ణంగా అందించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమైందని అన్నారు. అనంతరం మల్లన్న జర్నలిస్ట్ ల మంచి చెడులు అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టులకు ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, జర్నలిస్ట్ లకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో క్యూ న్యూస్ మార్నింగ్ న్యూస్ రిడర్ సుదర్శన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి జాక వెంకటేష్, న్యూస్ ( శనార్తి తెలంగాణ ) రిపోర్టర్ లు చేవెళ్ల సత్యం, పరిగి సాయిరాం జవహర్ నగర్ భాషిపాక మహేందర్, మేడ్చల్ వెంకట్,కుత్బుల్లాపూర్ శివ కుమార్, ఇబ్రహీంపట్నం రాఘవేందర్, కిసర కిషోర్ ముదిరాజ్, శంకర్పల్లి ప్రవీణ్, తాండూరు హరి తదితరులు పాల్గొన్నారు.

# పుల్గర్ చర్ల గ్రామంలో సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగర్ల రఘునాథ్ రెడ్డి హాజరు



**వీపనగండ్ల మార్చి 21 నవభూమి-** వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మాదుగాని పురుషోత్తం 16500, రూపాయలు పోతుల రామకృష్ణ తండ్రి పోతుల వెంకటయ్య 42500 రూపాయలు, మంజూరు చేయడమైనది, పుల్గర్ చర్ల గ్రామంలో మాజీ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బాధితులకు చెక్కులు పంపిణీ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగర్ల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,,, గ్రామ అభివృద్ధికి, ప్రజల కోసం అహర్నిశలో కష్టపడుతూ సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను, పుల్గర్ చర్ల గ్రామ అభివృద్ధి మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో ఇప్పటివరకు గ్రామంలో చేపట్టిన పనుల్లో హెల్త్ సెంటర్, గ్రామపంచాయతీ, పనులు చివరి దశలో ఉన్నాయన్నారు. త్వరలో వాటి ప్రారంభోత్సవం చేస్తామని అలాగే ఎస్సీ సబ్ ప్లాన్ కింద 40 లక్షల రూపాయలు మంజూరు ఎస్సీ కాలనీలో సైడ్ డ్రైనేజీ సిసి రోడ్ల పనులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. రామాలయ దేవాలయం కోసం దేవాలయం నిర్మాణం కూడా చేపట్టబోతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బిజ్జ నరేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే రాజు, కోఠి రెడ్డి, మావిళ్ళ శేఖర్,ఏడేలా సురేష్,యూత్ అధ్యక్షుడు సుభాన్,రవి, ఫోటో కృష్ణ,గిద్దల రామచంద్ర, దేవరాజు, వెంకటస్వామి, బర్కాలి వెంకటేశ్వర్లు, పోతుల రామకృష్ణ, మధుగం పురోషోత్తం,బత్తుల గోపాల్, తదితరులు పాల్గొన్నారు

# బానోతు బికి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు





**రాయపర్తి మార్చి 19( నవభూమి ):** రాయపర్తి మండలం జయరాం తండా గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ బానోత్ రవి నానమ్మ బానోత్ బీకి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి,పూలమాలలు వేసి నివాళు లర్పించి,అంతిమయాత్రలో పాల్గొన్ని, ప్రగాఢ సానుభూతి తెలియజేసిన. మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి గ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి వెంటమండల పార్టీ ఉపాధ్యక్షుడు భూక్య సమ్మయ్య మండల నాయకులు:- వెంకన్న,తాండాల యాకయ్య,భూక్యా రామాదాసు,భాధవత్ సోమన్న,లక్ష్మాణ్, సన్నూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డమీధీ శ్రీకాంత్,భాధవత్ లాక్ పతి,గుగులోత్ రమేష్,లక్ష్మాణ్,గుగులోత్ శెంఖర్ ,స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రత్నాపూర్ బ్యాంకును తరలిస్తే ఊరుకోం

■ బేగంపేట బ్యాంకు మా గ్రామంలో ఎందుకు?




**రామగిరి మార్చి 20 నవభూమి:** రామగిరి మండలం రత్నాపూర్ లోని యూనియన్(ఆంధ్రా బ్యాంకు) బ్యాంకును తరలిస్తే అడ్డుకుంటామని తాజా మాజీ సర్పంచ్ పల్లె.ప్రతిమ పీవీరావు లు అన్నారు. ఈ మేరకు అన్ని పార్టీల నాయకుల, గ్రామస్థులతో సంతకాల సేకరించి, గురువారం కరీంనగర్ లోని యూనియన్ బ్యాంక్ రీజినల్ కార్యాలయంలో డీజీఎం కు వినతి పత్రాన్ని అందించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో సుమారు గత 40 సంవత్సరాల క్రితం ఆంధ్ర బ్యాంక్ ను గ్రామంలో ఏర్పాటు చేశారు. సింగరేణి ఉద్యోగుల కోసం మరియు స్థానిక నాలుగు గ్రామాల కోసం ఈ బ్యాంకును అప్పట్లో ఏర్పాటు చేసారు. ఈ బ్యాంకు తదనంతరం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సెంటినరీ కాలనీ లోని సింగరేణి సి-2 క్వార్టర్లలోకి తరలించి 30 సంవత్సరాలు దాటింది. గత 10 సంవత్సరాల క్రితం ఈ బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి తరలించడానికి ప్రతిపాదనలు తయారు కాగా అప్పట్లో గ్రామస్థులు అడ్డుకోవడం జరిగింది. ప్రస్తుతం మా గ్రామంలో బేగంపేట యూనియన్ బ్యాంక్ బ్రాంచ్, మా రత్నాపూర్ గ్రామ యూనియన్ బ్యాంకులు ఉన్నాయి. ఇప్పటికే రత్నాపూర్ బ్యాంకులో ఎటిఎం మిషన్ ను తొలగించారు. త్వరలో ఈ బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి


గ్రామ పంచాయితీ కార్యాలయం, రత్నాపూర్

తరలించడానికి టెండర్లు పిలిచినట్లు తెలిసింది. మా రత్నాపూర్ గ్రామంలో ఉన్న బ్యాంకును వేరే గ్రామ పంచాయితీకి తరలించి, బేగంపేట గ్రామంలో ఉండాల్సిన యూనియన్ బ్యాంకును మా గ్రామంలో ఉంచడం ఏమిటనేది ప్రశ్నార్థకంగా మారింది. మా రత్నాపూర్ బ్యాంకును తరలిస్తే గ్రామస్థులం అడ్డుకుంటామని ఆమె తెలిపారు. సెంటినరీ కాలనీ ఎస్.బి.ఐ బ్యాంకును పూర్తిగా మరమ్మత్తులు చేసి సింగరేణి యాజమాన్యం అప్పగించింది. ఇక్కడ రత్నాపూర్ ఆంధ్రాబ్యాంక్ సింగరేణి పరిధిలో ఉన్న యాజమాన్యం పట్టించుకోవడం లేదనీ తెలిసింది. అవసరమైతే మీ అధికారులు సింగరేణి యాజమాన్యం తో మాట్లాడి ఇక్కడే మరమ్మత్తులు చేయించి బ్యాంకును తరలించవద్దని ఆమె కోరారు. మా గ్రామంలో మా బ్యాంకును ఉంచి, బేగంపేట బ్రాంచ్ బ్యాంకును ఆ గ్రామానికి తరళించాలి. అందరికీ అనువుగా ఉన్న రత్నాపూర్ బ్యాంకును తరలిస్తే ఆందోనలు చేపడుతామని ఆమె అన్నారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొండు.అంజన్న, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు బాద్రాపు ప్రశాంత్ రావు, మండల బిజెపి అధ్యక్షులు కొండు లక్ష్మణ్, కొవ్వూరి సురేష్, సందెవేన కుమార్,పానగంటి వీరేశం,బాద్రాపు కృష్ణ మూర్తి,కెక్కర్ల.సమ్మయ్య, సారయ్య,మండలి శంకర్, పానగంటి.ప్రశాంత్, జక్కుల శ్రీనివాస్, బెజ్జల రాజయ్య, కాపర్తి వెంకటేష్, కొండు వేణు,మెడగొండ రవి,ఒర్రె సురేష్,వేముల రాజు,కట్ట సంతోష్, భోగే సతీష్, చింతం కిరణ్, బీమిని రమేష్,ఇండ్ల అవినాష్ తదితరులు సంతకాలు చేశారు.

# విద్యార్థులు ఒత్తిడి లేకుండా 10 పరీక్షలు రాయాలి

**ఎర్రుపాలెం, నవభూమి,మార్చి 20-** విద్యార్థులు నేటి నుండి జరగబోయే పదవ తరగతి పరీక్షలను ఎటువంటి ఒత్తిడి లేకుండా లక్ష్యంతో చదివి పరీక్షలు రాయాలని మీనవోలు శ్రీ భాస్కర పాఠశాల కరస్పాండెంట్ బి సూర్య నారాయణ,డైరెక్టర్ వెంకటేశ్వరరావు సూచించారు.గురువారం పాఠశాలలో 10 విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఒకటి నుండి పదవ తరగతి చదివే విద్యార్థులు ఇంటికి పునాదులు వంటి వారని అలాంటి పునాదులు దృఢంగా ఉన్నప్పుడు ఇల్లుకూడా దృఢంగా ఉంటుందని అన్నారు.పది చదివే విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత శాతం పొంది తాము చదువు కున్న పాఠశాలలకు,చదువులు చెప్పిన గురువులకు,తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు.కృషి,పట్టుదల,క్రమ శిక్షణ ఉంటే సాధించలేనిది ఏమీ లేదని వారు తెలిపారు.ఇప్పుడు పదిలో ఉన్నత మైన స్థానంలో పాస్ అయినవారు భవిష్యత్తులో ఎన్నో విజయాలను అవలీలగా సాధిస్తారని అన్నారు.పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడిని జయించి సమర్థవంతంగా పరీక్షలు రాసేలా సంసిద్ధులు కావాలన్నారు. ఎటువంటి ఆందోళన చెందకుండా ఏకాగ్రతతో



సదువుపై దృష్టి సారించాలని అన్నారు.తమ తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేలా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి,ఉపాధ్యాయు లు,సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

# ఇల్లెందు క్రాస్ రోడ్డులో ఠాను నాయక్ విగ్రహం పెట్టాలి

■ రమేష్ రాథోడ్ వినతి

■ జాటోత్ ఠాను నాయక్ జంక్షన్‌గా నామకరణం చేయాలి

■ గుగులోత్ భద్రు నాయక్

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 20 నవభూమి జిల్లా బ్యూరో:** పాల్వంచ పట్టణ పరిధిలో మైనింగ్ కాలేజీ ఎదురుగా గురువారం జాటోత్ ఠాను నాయక్ వర్ధంతి జరిగింది. ఈ సందర్భంగా ఫొటో కు పూలమాల వేసి నివాళులు అర్పించారు. జాటోతు ఠాను నాయక్ తెలంగాణ గిరిజన ఉద్యమ నాయకుడు, నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీకి నాయకత్వం వహించిన యుద్ధ వీరుడని రమేష్ రాథోడ్ పేర్కొన్నారు. భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం విసునూరు దేశ్ ముఖ్ గుండాలను నిజాం రజాకార్లను ఎదురించిన ధైర్యశాలి. ధర్మాపూర్ తండా పోరు గడ్డను దాస్య శృంఖలాలు నుండి విముక్తి చేసి అమరుడైన బంజారా కొదమ సింహం అని, అందుకు గిరిజన జనాభా ఎక్కువ ఉన్న ఈ ప్రాంతంలో (ఇల్లందు క్రాస్ రోడ్డులో ) ఠాను నాయక్ జంక్షన్ గా మార్చాలని, స్థానిక ఏమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మాసోత్ ఉపేందర్, అనిల్ ఇస్లావత్, రామకృష్ణ మాలోత్, చందు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు. 20వ శతాబ్దం భారత దేశచరిత్రలో వీరత్వంలో త్యాగంలోతెలంగాణ రైతాంగ పోరాటానికి మరేదీ సాటి రాదు. ఈ ఉద్యమం



హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ ప్రాంతంలో 1941 నుండి 1951 వరకు దాదాపు పది సంవత్సరాలు వరంగల్ జిల్లాలో జనగామ తాలూకా కేంద్రంగా తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం జరిగింది. జనగామ జమిందార్ విసునూరు రామచంద్రరెడ్డి కొడుకు బాబుదోర ఒక రోజు గుండాలతో తాండకు వచ్చి తాండ గుడిసెలను నిప్పు పెట్టి అగ్నికి ఆహుతి చేసినారు. ఠానునాయక్ అన్న సోమ్లా నాయక్ అతనితో సహా మొత్తం ఐదుగురిని గుండాల సహాయంతో మండుతున్న అగ్నిలో సజీవదహనం చేసి వెళ్ళిపోయారు. కొన్ని రోజుల తర్వాత మళ్ళీ బాబుదొర తాండా ప్రజలను హింసించడం మొదలుపెట్టాడు. గుండాలతో రజాకార్లతో మధ్యాహ్నం సమయంలో తండాలో ఠానునాయక్ వదినమ్మ జాటోత్ ఫూలిబాయి అందరికి రహస్య సమాచారం ఇచ్చి తండా వాసులను పిలపించి అందరినీ ఏకం చేసి ఆడవాళ్ళు కారం పొడితో మగవాళ్ళు వడిసెరాళ్లతో దొరల గుండాలపై తిరుగుబాటు ప్రారంభించారు.

## మున్నూరు కాపు యూత్ సంఘం అధ్యక్షులుగా రేండ్ల కృష్ణమూర్తి



**రామగిరి మార్చి 20 నవభూమి:** రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో గురువారం జరిగిన మున్నూరు కాపు సంఘం నూతన బాడీనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో గౌరవాధ్యక్షునిగా ఆకుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గా జాపత్రి శేఖర్, ఉపాధ్యక్షులుగా రేండ్ల రమేష్, కోశాధికారిగా రేండ్ల శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు రేండ్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ మన సంఘ సభ్యులంతా ఒకే కుటుంబం లాగా ఉండి కలిసికట్టుగా పని చేస్తూ, మన సంఘం అభివృద్ధి కొరకై పాటు పడదామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## నిరుద్యోగులకు బాసటగా రాజీవ్ యువ వికాస్ పథకం

### మంత్రి ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపిన తాజా మాజీ ఎంపీపీ



**రామగిరి మార్చి 20 నవభూమి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాస్ పథకం యువతి యువకులకు ఉపాధి కల్పనలో నిరుద్యోగులకు బాసట అవుతుందని తాజా మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకం అమలుకు సహకరించిన ఐటీ మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి రామగిరి మండల నిరుద్యోగ యువతి యువకుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేస్తోంది దీని ద్వారా మూడు లక్షల వరకు ఆర్థిక సాయం ఆయా వర్గాలకు కార్పొరేషన్ ద్వారా అమలు జరుగుతుందన్నారు. కాబట్టి యువతి యువకులు స్వయం ఉపాధి ద్వారా తమ కాళ్ల పై వారు నిలబడేలా కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వనికి రామగిరి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు పరిశీలించి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 న లబ్ది దారుల జాబితాను ప్రకటిస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపిందన్నారు

## మానవ అక్రమ రవాణా నిర్మూలనపై శిక్షణ శిబిరం

### చేగుంట మండల మహిళలకు శిక్షణ

**చేగుంట మార్చ్ 21 నవభూమి-** సమాఖ్య ఆధ్వర్యంలో బుధవారం శిక్షణ ఇచ్చారు. మండల కేంద్రమైన చేగుంట లోని ఐకేపీ భవనంలో ఏపీఎం లక్ష్మీ నరసమ్మ ఆధ్వర్యంలో మహిళా గ్రూప్ సభ్యులకు శిక్షణ అందజేశారు. అక్రమ రవాణా నిర్మూ లనలో ప్రతి ఒక్కరూ నడుం బిగించాలన్నారు. అన్ని గ్రామాలలో ఉన్న మహిళలకు చట్టాలపైన, లైంగిక దోపిడీ, శ్రమ దోపిడీ, అవయవాల దోపిడీ, డ్రగ్స్ రవాణా లాంటి కార్యక్రమాల పైన తరచూ ప్రజలను చైతన్య పరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల అధ్యక్షురాలు, వివోఏలు, సీసీలు స్వామి, రామస్వామి, శ్వేత, అంజయ్య

## వీపనగండ్ల మండల కేంద్రంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్, తహశిల్దార్, ఎంపీడీవో



**వీపనగండ్ల మార్చి 21 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గ్రామపంచాయితీ , ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలి వేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాసరావు , తహశిల్దార్ వరలక్ష్మి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, మండుతున్న ఎండల సమయంలో ఆయా గ్రామాల నుండి ప్రజలు తమ అవసరాలు నిమిత్తం మండల కేంద్రానికి చేరుకున్న సమయంలో తాగు నీటికి ఇబ్బంది ఏర్పడకుండా వీపనగండ్ల,గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి, ఏపీఓ శేఖర్ గౌడ్, అంగన్వాడీ టీచర్లు, సుగుణ బాయ్, సువర్ణ, కమల, ఎల్లమ్మ, మహేశ్వరి, ఆశ వర్కర్లు రాణి, శ్యామల, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## మురికి కాలువల నిర్మాణం చేపట్టండి:ఎంపీడీఓకు వినతిపత్రం



**రామగిరి మార్చి 20 నవభూమి:** రామగిరి మండలం పన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని శివరాం నగర్ లో మురికి కాలువ నిర్మాణం లేక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గ్రామస్తులు గురువారం ఎంపీడీఓ బద్రి శైలజ రాణి కి వినతిపత్రం అందించారు. శ్రీరామ్ సాగర్ కాలువ నీరు, గ్రామంలోని ఇళ్ళ నుండి వచ్చే మురికినీరు మురికి కాలువలో చేరి ప్రవహిస్తుండడంతో దుర్వాసన వెదజల్లుతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి కాలువ కావడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని కాలువను నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మైలరం శ్రీనివాస్, ఆవుల గురుమూర్తి, మామిడాల సందీప్, సాగర్, పొన్నం రవీందర్ పాల్గొన్నారు.

## అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

**రామకృష్ణాపూర్-నవభూమి-** అక్రమంగా ప్రభుత్వ సబ్సిటి పిడీఎస్ బియ్యాన్ని ఐదుగురు మహిళలు మహారాష్ట్ర వైపు తరలిస్తుండగా పట్టణ పోలీసులు స్థానిక రవీంద్రఖని రైల్వే స్టేషన్ ఆటో స్టాండ్ వద్ద పట్టుకున్నారు. తక్కువ రేటుకు కొని మహారాష్ట్ర లోని వీరు లో ఎక్కువ రేటుకు అమ్ముతూ లాభాలు గడించాలని ఉద్దేశంతో ప్రభుత్వ బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా రవాణా చేస్తుండగా ఏకధాటిగా దాడి చేసి పట్టుకోవడం జరిగిందని పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ ప్రకటనలో తెలిపారు. పట్టుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై డిపార్ట్మెంట్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ దాడిలో పట్టణ రెండవ ఎస్ఐ లలిత, ఏఎస్ఐ రజిత,మహిళా కానిస్టేబుల్ రమ్యశ్రీ,హెడ్ కానిస్టేబుల్ సత్తయ్య ,కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు , బ్లూ కోట్ సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్షలు రాస్తున్న పదో తరగతి విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లోను కాకుండా సమస్ఫూర్తితో పరీక్షలు రాయాలి



**చేగుంట మార్చ్21 నవభూమి-** పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి భయం లేకుండా, సమయస్ఫూర్తితో పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలని చేగుంట పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు అయిత పరంజ్యోతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన సమాజం, పాఠశాల తరగతి గదిలోనే రూపు దిద్దుకుంటుందన్నారు. తరగతి గదిలో సంవత్సరం అంత చదివిన విషయాన్ని సమయస్ఫూర్తితో పరీక్ష హాల్లో ప్రజెంటేషన్ చేయడం మీ ముందున్న కర్తవ్యం అని అన్నారు. కష్టపడి పరీక్షల్లో మంచిగా రాసి మీ తల్లిదండ్రులను, గురువులను, పట్టణాన్ని జిల్లాలో రాష్ట్రంలో మంచి పేరు తేవాలని, అలాగే జిపిఎస్ 10 వచ్చిన వారికి తన వంతు సహకారంగా ప్రతి విద్యార్థికి 5000 రూపాయలు నగదు బహుమానం ఇస్తానని అన్నారు

## బాధిత కుటుంబాలకు బియ్యం, నూనె పంపిణీ చేసిన పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి మార్చి 20 (నవభూమి ):** రాయపర్తి మండలం కోలన్ పల్లిగ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన నాగండ్ల వెంకన్న ఇటీవల అనారోగ్యం తో మరణించగా, ఈ రోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ పంపిణి చేసిన. ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయన్ని వారి కుటుంబ సభ్యులకు పంపిణి చేసిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, స్థానిక నాయకులు అయిన చిట్యాల వెంకన్న, బిఆర్ఎస్ గ్రామ పార్టీ ముఖ్య నాయకులు వంగాల నర్సయ్య, తోట నర్సింగం, కొమ్ము రాజు, సోమునారీ, యాదగిరి, యోగానందు, వెంకన్న, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా పదో తరగతి విద్యార్థులు పరీక్షలు రాయాలి



**చేగుంట మార్చి 21 నవభూమి-** రాష్ట్ర వ్యాప్తంగా రేపటి నుంచి 10 వ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు శుభాభినందనలు తెలియజేశారు. ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ఆత్మవిశ్వాసంతో, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆకాంక్షించారు. బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవడానికి లక్ష్యంపైనే గురిపెట్టాలని ఒక సందేశంలో పేర్కొన్నారు